

Telugu Cinema Daily e-Paper

Regd.by Govt. of India
No. UDYAM-TS-32-0009607

విజయ చిత్ర

మా సినిమా ముచ్చట్లు




ఎడిటర్ : గుర్రపు విజయ్ కుమార్, సెల్: 966606 1789, 8074234040 / ఆదివారం 18 అక్టోబర్ 2026



తెలుగునాట 'జైలర్ 2' ప్రభంజనం

సూపర్ స్టార్ రజనీకాంత్, నెల్సన్ దిలీప్‌కుమార్ కలయికలో రూపొందిన 'జైలర్' చిత్రం 2023లో విడుదలై ఎంతటి సంచలనం సృష్టించిందో తెలిసిందే. ఇప్పుడు ఆ సినిమాకు సీక్వెల్ గా 'జైలర్ 2' చిత్రం ప్రేక్షకుల ముందుకు వచ్చింది. సన్ పిక్చర్స్ బ్యానర్‌పై కళానిధి మారన్ నిర్మించిన ఈ సినిమా భారీ అంచనాల నడుమ అక్టోబర్ 15న థియేటర్లలో అడుగుపెట్టింది. మొదటి షో నుంచే అన్ని వర్గాల నుంచి పాజిటివ్ టాక్ ను సొంతం చేసుకొని భారీ వసూళ్లతో దూసుకుపోతోంది.

తెలుగు రాష్ట్రాల పంపిణీ హక్కులను ప్రముఖ నిర్మాత సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ అధినేత సూర్యదేవర నాగవంశీ సొంతం చేసుకున్నారు.



యూట్యూబ్ సెన్సేషన్ అజయ్ (ఏయ్ జూడ్)

హీరోగా కొత్త సినిమా ప్రారంభం

యూట్యూబ్ సెన్సేషన్, 'ఏయ్ జూడ్'గా పాపులర్ అయిన అజయ్ హీరోగా తెరకెక్కనున్న కొత్త సినిమా నేడు అధికారికంగా ప్రారంభమైంది. రాము కొప్పుల దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని నెక్సస్ సినిమాస్, స్ట్రైబ్లేజ్ సిల్వర్ స్క్రీన్ బ్యానర్లపై నెక్సస్ శ్రీధర్, దీపక్ ముస్కాల సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి చైతన్ భరద్వాజ్ సంగీతం అందిస్తుండగా, ఫహాద్ అబ్దుల్ మజీద్ సినిమాటోగ్రాఫర్‌గా, క్రాంతి ప్రియమ్ ఆర్ట్ డైరెక్టర్‌గా పనిచేస్తున్నారు.



'ఐ హేట్ మ్యారేజ్ ' టీజర్ విడుదల

సుగి విజయ్, జుప్సీ భద్ర (తొలి పరిచయం) హీరో హీరోయిన్లుగా నటిస్తున్న చిత్రం 'ఐ హేట్ మ్యారేజ్ ' ఆర్య సినిమా బ్యానర్‌పై మాదం దయానంద్, కార్తిక్ వెంపటి కలిసి ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈ చిత్రంతో పరమేశ్ రేణుకుంట్ల దర్శకుడిగా పరిచయమవుతున్నాడు. ఇటీవల ఈ చిత్రం నుంచి విడుదల చేసిన 'అప్పుడే పెళ్లా' అనే లిరికల్ వీడియోకు అనూహ్యమైన స్పందన వచ్చింది. సోషల్ మీడియాలో ఈ సాంగ్ ట్రెండింగ్‌లో నిలిచింది. కాగా తాజాగా ఈ చిత్రం టీజర్‌ను విడుదల చేశారు మేకర్స్. ఈ సందర్భంగా దర్శకుడు మాట్లాడుతూ 'ప్రేమ, పెళ్లి, కెరీర్‌తో పాటు స్వతంత్రంగా జీవించాలనే నేటి +వఅ్ర తరం ఆలోచనలు, భావజాలాన్ని వాస్తవానికి దగ్గరగా చూపించే ప్రయత్నం ఈ చిత్రం.జీవితంలో యువత ఎదుర్కొనే భావోద్వేగాలు, నిర్ణయాలను సహజంగా ఆవిష్కరించే ప్రయత్నం ఈ చిత్రంలో కనిపించనుంది.



షూటింగ్ పూర్తి చేసుకున్న ధనరాజ్ , వంశీ చాగంటి సస్పెన్స్ క్రైమ్ థ్రిల్లర్ !!!

పిఎన్ఎస్ ప్రొడక్షన్స్ బ్యానర్ లో ప్రొడక్షన్ నెంబర్ 1 గా తెరకెక్కుతున్న చిత్రం షూటింగ్ పూర్తి చేసుకొని పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుపుకుంటుంది, సత్యనారాయణ నాగుల నిర్మాతగా స్కంద దర్శకత్వంలో రూపొందుతున్న ఈ సినిమాలో ధనరాజ్, హ్యాపీడేస్ ఫేమ్ వంశీ చాగంటి ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు.

సస్పెన్స్ క్రైమ్ థ్రిల్లర్ నేపథ్యంలో నిర్మితమవుతున్న ఈ సినిమాలో సాకీ రాయ్ హీరోయిన్, అప్పాజీ, దయానంద్ రెడ్డి, ప్రశాంత్, పద్మారావ్, కేశవి తదితరులు నటిస్తున్నారు.

'హైకూ'

మనల్ని ఎగ్జైట్ చేసే సిన్సియర్ లవ్ స్టోరి

ఏగన్, కోర్ట్ ఫేమ్ శ్రీదేవి, ఫెమినా జార్జ్ హీరో హీరోయిన్లుగా విజన్ సినిమా హౌస్ బ్యానర్‌పై రూపొందుతోన్న రొమాంటిక్ ఎంటర్‌టైనర్ 'హైకూ'.యువరాజ్ చిన్నసామి రచన, దర్శకత్వంలో డా. డి. అరుళానందు, మాథ్యూ అరుళానందు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. అక్టోబర్ 23న మూవీ రిలీజ్ అవుతోంది. ఈ సందర్భంగా శనివారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన రిలీజ్ ప్రెస్‌మీట్‌కు ప్రముఖ రచయిత, నిర్మాత కోన వెంకట్, డైరెక్టర్ రామ్ జగదీశ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా...





Telugu Cinema Daily e-Paper

Regd.by Govt. of India
No. UDYAM-TS-32-0009607

విజయ చిత్ర

మా సినిమా ముచ్చట్లు



ఎడిటర్ : గుర్రపు విజయ్ కుమార్, సెల్: 966606 1789, 8074234040 / ఆదివారం 18 అక్టోబర్ 2026

SUDARSHANAM
PRODUCTIONS

IN CINEMAS
OCTOBER
24

ఈ చిత్రం చూసిన ప్రతీ థియేటర్ వద్ద చిర బహుమతులు పొందుము

DR. LION SAI VENKAT IN & AS

జయహో రామానుజ

JAYAHO RAMANUJA

వైష్ణవ జనోద్ధర నాయకా...

STORY - SCREENPLAY & DIRECTION
DR. LION SAI VENKAT

PRODUCERS
SAIPRASANNA - PRAVALIKA

బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు



Telugu Cinema Daily e-Paper

Regd.by Govt. of India
No. UDYAM-TS-32-0009607

విజయ చిత్ర

మా సినిమా ముచ్చట్లు



ఎడిటర్ : గుర్రపు విజయ్ కుమార్, సెల్: 966606 1789, 8074234040 / ఆదివారం 18 అక్టోబర్ 2026